## అధికారుల తీరుపై ఆగ్రహం

గజ్వేల్, జనవరి 2 : ప్రజాపాలనలో అధికారులు ప్రొటోకాల్ పాటించడం లేదని బూరుగుపల్లి సర్పంచ్ వంటేరు విజయవర్ధన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన ఫ్లెక్సీలో స్థానిక ఎమ్మెల్యే కేసీఆర్ ఫొటో లేకపోవడంతో స్థానిక నాయకులు అధికారులను నిలదీశారు. స్థానిక ఎమ్మెల్యే కేసీఆర్ ఫొటో ఎందుకు పెట్టలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రొటోకాల్‌పై గొడవ జరుగుతుందనే విషయం తెలుసుకున్న సీఐ జాన్‌రెడ్డి గ్రామానికి చేరుకొని నాయకులకు సర్ధి చెప్పారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే ఫొటో లేకుండా కార్యక్రమాలు నిర్వహించడం హేయమైన చర్యగా అభివర్ణించారు. ఇలాంటి చర్యలకు పాల్పడడం ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు.

## అధికారులు సమయపాలన పాటించాలి

హుస్నాబాద్ టౌన్, జనవరి 2: ప్రజాపాలనలో పాల్గొనే అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని బీసీ సంక్షేమశాఖ జిల్లా అధికారి సరోజన సూచించారు. మంగళవారం పట్టణంలోని పలు వార్డుల్లో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దరఖాస్తుదారులకు ఇబ్బంది కలుగకుండా ఫారం నింపేందుకు సహకరించాలని సూచించారు. పలు చోట్ల ప్రజాపాలన కార్యక్రమాన్ని కమిషనర్ ఎంఆర్ రాజశేఖర్ పరిశీలించారు.

## ప్లాస్టిక్‌తో పర్యావరణానికి ముప్పు

సిద్దిపేట, జనవరి 2 : సిద్దిపేట పట్టణంలో నాలుగు నెలల వ్యవధిలోనే 1706 క్వింటాళ్ల ప్లాస్టిక్ వ్యర్థాలు బయటపడ్డాయి. దీంతో అధికారులు మంగళవారం పట్టణంలో పలు హోటళ్లు, తినుబండారాల కేంద్రాలు, చిరు వ్యాపారులు, కర్రీ పాయింట్లపై దాడులు నిర్వహించి ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజల్లో అవగాహన కల్పించినా ప్లాస్టిక్ వాడకం మాత్రం ఆపడం లేదన్నారు. ప్లాస్టిక్ వాడితే జరిమానాలు తప్పవని హెచ్చరించారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారత ప్రభుత్వ రంగ సంస్థ
**చేర్యాల శాఖ**
చిరునామా: సర్వే నం. 1339, న్యూ RTC బస్టాండ్ దగ్గర, చేర్యాల-506223, , సిద్దిపేట జిల్లా.

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**
**{రూల్ 8(1)}**

దిగువ సంతకందారు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చేర్యాల శాఖ** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి అరవై రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 20,01,589.09/- (ఇరవై లక్షల ఒక వేయి ఐదు వందల ఎనభై తొమ్మిది రూపాయల తొమ్మిది పైసలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీతో సహా తిరిగి చెల్లించాల్సిందిగా **రుణగ్రహీత : శ్రీమతి నాచగోని పద్మ రాచ,** భర్త నాచగోని వెంకట్ గౌడ్, ఇం.నం. 2-22, ధూల్‌మిట్ట గ్రామం & మండలం, సిద్దిపేట జిల్లా, తెలంగాణ-506367, 2) **సహ రుణగ్రహీత : శ్రీ నాచగోని వెంకట్ గౌడ్,** తండ్రి నాచగోని మల్లయ్య, ఇం.నం. 2-22, ధూల్‌మిట్ట గ్రామం & మండలం, సిద్దిపేట జిల్లా, పిన్‌కోడ్-506367 వారిని కోరుతూ **12-09-2023 తేదీగల డిమాండ్ నోటీసు** జారీ చేశారు.
రుణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాల్ని వినియోగించి దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **28 డిసెంబర్, 2023న** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏవేని లావాదేవీలు **రూ. 20,01,589.09/- (ఇరవై లక్షల ఒక వేయి ఐదు వందల ఎనభై తొమ్మిది రూపాయల తొమ్మిది పైసలు మాత్రమే)** మరియు తేదీ నాటికి ఇతర ఛార్జీలతో సహా వడ్డీతో కలిపి సదరు మొత్తం కొరకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చేర్యాల శాఖ** చార్జికి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో గల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్(8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

**సెక్యూర్డ్ ఆస్తుల వివరణ**

రిజిస్ట్రేషన్ జిల్లా మెదక్, హెడ్ క్వార్టర్ సంగారెడ్డి, జాయింట్ సబ్-రిజిస్ట్రార్ చేర్యాల పరిధిలో రెవెన్యూ జిల్లా సిద్దిపేట, చేర్యాల మండలం, 137.00 చ.గజాల విస్తీర్ణం మొత్తం, చేర్యాల గ్రామం, చేర్యాల గ్రామ పంచాయతీ ఇం.నం. 15-10. **సరిహద్దులు: తూర్పు:** మట్టగజం సిద్దేశ్వర్ సైడ్ ఇల్లు, **పడమర:** ఇప్పకాయల బాలయ్య సైడ్ ఖాళీ స్థలం, **ఉత్తరం:** గజవెల్లి మహాదేవి ఇం.నం. 15-10 సైడ్ ఇల్లు, ఆదెపు సింగారయ్య ఇల్లు మరియు పనాదాయి, **దక్షిణం:** కొరిగింజ సత్యనారాయణ సైడ్ ఇల్లు.

**తేది: 28-12-2023,**
**ప్రదేశం: చేర్యాల**
**సం/- అధీకృత అధికారి,**
**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారత ప్రభుత్వ రంగ సంస్థ
**చేర్యాల శాఖ**
చిరునామా: సర్వే నం. 1339, న్యూ RTC బస్టాండ్ దగ్గర, చేర్యాల -506223, సిద్దిపేట జిల్లా.

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**
**{రూల్ 8(1)}**

దిగువ సంతకందారు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చేర్యాల శాఖ** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి అరవై రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 16,90,884.98 (పదహారు లక్షల తొంభై వేల ఎనిమిది వందల ఎనభై నాలుగు రూపాయల తొంభై ఎనిమిది పైసలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీతో సహా తిరిగి చెల్లించాల్సిందిగా **రుణగ్రహీత: శ్రీమతి నర్రా పద్మ, భర్త. నర్రా కేశవ రావు,** ఇం.నం. 13-54, పోచమ్మ వీధి, చేర్యాల గ్రామం & మండలం, సిద్దిపేట జిల్లా పిన్‌కోడ్ - 506223, **సహ రుణగ్రహీత : శ్రీ నర్రా కేశవ రావు, తండ్రి వెంకటరాజయ్య,** ఇం.నం. 13-54, పోచమ్మ వీధి, చేర్యాల గ్రామం & మండలం, సిద్దిపేట జిల్లా. పిన్‌కోడ్ - 506223, వారిని కోరుతూ **06-10-2023 తేదీగల డిమాండ్ నోటీసు** జారీ చేశారు.
రుణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాల్ని వినియోగించి దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **28 డిసెంబర్, 2023న** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతలకు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏవేని లావాదేవీలు **రూ. 16,90,884.98 (పదహారు లక్షల తొంభై వేల ఎనిమిది వందల ఎనభై నాలుగు రూపాయల తొంభై ఎనిమిది పైసలు మాత్రమే)** మరియు తేదీ నాటికి ఇతర ఖర్చులతో సహా వద్ద కలిపి సదరు మొత్తం కొరకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చేర్యాల శాఖ** చార్జికి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో గల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్(8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

**సెక్యూర్డ్ ఆస్తుల వివరణ**

సిద్దిపేట జిల్లా, చేర్యాల గ్రామం & మండలంలో గల 146.3 చ.గజాల విస్తీర్ణం మొత్తం, చేర్యాల, పోచమ్మ వీధి, ఇం.నం. 13-54లో నివాస భూమి & RCC భవనం. **సరిహద్దులు: తూర్పు:** జలగద్దుల వెంకటేశ్వర్లు భవనం, **పడమర:** గొంటి బుచ్చయ్య ఇల్లు, **ఉత్తరం:** గ్రామ పంచాయతీ రోడ్, **దక్షిణం:** రాయారపు శివకుమార్ ఖాళీ స్థలం.

**తేది: 28-12-2023,**
**ప్రదేశం: చేర్యాల**
**సం/- అధీకృత అధికారి,**
**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

# విద్యార్థుల సంక్షేమానికి కేసీఆర్ కృషి

**బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఉల్లెంగల ఏకానందం**



ఆకునూరులో విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేస్తున్న ఏకానందం దంపతులు

చేర్యాల, జనవరి 2 : విద్యార్థుల సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఉల్లెంగల ఏకానందం అన్నారు. మంగళవారం మండలంలోని ఆకునూరు ఉన్నత పాఠశాలలో ఉల్లెంగల సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా విద్యార్థులకు ఉల్లెంగల పద్మఏకానందం దంపతులు స్వీట్లు, కేక్‌లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సుధారాణిశ్రీశైలం, మహిళా నాయకులు ఆకుల సూర్యకళ, సుశీల, స్వాతి, నాయకులు కోతి దాసు, తాటికొండ వేణు, తాటికొండ సదానందం, రణం ప్రశాంత్, కల్వాల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి 2 : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మద్దూరు జడ్పీటీసీ గిరి కొండల్‌రెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం మద్దూరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను జడ్పీటీసీ సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్య సాధన కోసం విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్‌చైర్మన్ జీవన్‌రెడ్డి, సర్పంచులు బండి శ్రీనివాస్, కూకట్ల బారాజుయాదవ్, ఎంపీటీసీలు రాజేశ్వర్‌రెడ్డి, చెట్కూరి కల్యాణీకమలాకర్, నాయకులు మేక మల్లేశం, షౌకత్ అలీ, బాలరాజు, పద్మారెడ్డి, ఇట్టబోయిన కనకాచంద్రం, శ్రీధర్‌రెడ్డి, సత్యనారాయణ, ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కల్పించాలని 'ఆటో డ్రైవర్ల' నిరసన



మద్దూరు : లద్నూర్‌లో నిరసన తెలుపుతున్న ఆటోడ్రైవర్లు

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి 2 : ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంతో నష్టపోయిన తమకు జీవనోపాధి కల్పించాలని కోరుతూ మంగళవారం మద్దూరు మండలం లద్నూర్ గ్రామంలో ఆటో డ్రైవర్లు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి కొమ్ము భాస్కర్ మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించడంతో తాము ఉపాధి కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటోడ్రైవర్ల నిరసనకు పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి సంఘీభావం తెలిపారు. నిరసన కార్యక్రమంలో ఆటో యూనియన్ గ్రామ అధ్యక్షుడు కాసర్ల ప్రశాంత్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## కొండాపూర్‌లో పీహెచ్‌సీ నిర్మాణానికి భూదానం

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి 2 : ధూళిమిట్ట మండలం కొండాపూర్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్‌సీ) ఏర్పాటుకు కేసీఆర్ ప్రభుత్వం రూ.20 లక్షల నిధులు మంజూరు చేసింది. పీహెచ్‌సీ నిర్మాణానికి అవసరమయ్యే భూమిని ఆ గ్రామానికి చెందిన చెప్యాల బాల్‌రెడ్డి జ్ఞాపకార్థం అతడి కుమారుడు చెప్యాల ప్రతాప్‌రెడ్డి భూమిని దానం చేశారు. పీహెచ్‌సీ నిర్మాణ కోసం దాత వద్ద స్వీకరించిన స్థలాన్ని మంగళవారం బీఆర్ఎస్ ధూళిమిట్ట మండల అధ్యక్షుడు మంద యాదగిరితోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ రేఖాశ్రీనివాస్, ఉపసర్పంచ్ కనకయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ జగన్, నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో బీఆర్ఎస్ కార్యకర్త మృతి

దుబ్బాక, జనవరి 2 : దుబ్బాక రోడ్డు ప్రమాదంలో బీఆర్ఎస్ కార్యకర్త మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం.. మున్సిపాలిటీ పరిధిలోని లచ్చపేటకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కొండ బాలకృష్ణ(38) దుబ్బాక పట్టణంలో బ్యాంగిల్ స్టోర్ నిర్వహిస్తున్నాడు. సోమవారం దుకాణ సామగ్రి కోసం సిద్దిపేటకు వెళ్లిన బాలకృష్ణ తిరిగి ఇంటికి రాలేదు. మంగళవారం మధ్యాహ్నం దుబ్బాక పట్టణ శివారులో (దుబ్బాక-దుంపలపల్లి రోడ్డులో) ఎదుల్లాచెరువు వద్ద ముళ్లపొదల్లో ద్విచక్ర వాహనంతోపాటు మృతదేహం ఉన్నట్లు స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని మృతుడు కొండ బాలకృష్ణగా గుర్తించారు. చెరువుకట్ట వద్ద బైక్ అదుపుతప్పి కిందపడడంతో బాలకృష్ణ మృతి చెంది ఉండొచ్చని పోలీసులు భావించారు. మృతుడి భార్య జయశ్రీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



మిట్టపల్లి పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌రావు

# మృతుల కుటుంబాలకు పరామర్శ

సిద్దిపేట అర్బన్, జనవరి 2 : సిద్దిపేట అర్బన్ మండలంలో వివిధ కారణాలతో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు మంగళవారం పరామర్శించారు. మండల పరిధిలోని బక్రిచెప్యాల గ్రామ మాజీ సర్పంచ్ రవి తల్లి ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. మిట్టపల్లి పీఏసీఎస్ చైర్మన్ చింతల శ్రీనివాస్ తండ్రి మృతి చెందారు. లింగారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ రామస్వామి తల్లి మృతి చెందారు. తడ్కపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బాల్‌నర్సయ్య తల్లి మృతి చెందగా.. వారివారి కుటుంబ సభ్యులను హరీశ్‌రావు పరామర్శించారు. ఆయన వెంట ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

## ప్రతిఒక్కరూ భగవంతుడిని ఆరాధించాలి

మిరుదొడ్డి, జనవరి 2 : ప్రతిఒక్కరూ భవంతుడిని ఆరాధిస్తే సకల సౌభాగ్యాలు కలుగుతాయని మాధవానంద సరస్వతిస్వామీజీ అన్నారు. మంగళవారం మిరుదొడ్డిలో జరిగిన సామూహిక భగవద్గీత పారాయణంలో స్వామీజీ పాల్గొని భక్తులు సందేశమిచ్చారు. భగవద్గీత సారాంశాన్ని ప్రజలు ఆచరిస్తే సన్మార్గంలో పయనిస్తారని తెలిపారు. ప్రజలు ఇతరులపై ఈర్ష్య భావాలను వదిలి అందరితో ప్రేమానురాగాలను పంచాలని సూచించారు. కార్యక్రమంలో పురోహితుడు రాజపున్నయశర్మ, జయరామశర్మ, ఇర్కుల్ల లక్ష్మయ్య, రామచంద్రం, ఎల్లాగౌడ్, భక్తులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారత ప్రభుత్వ రంగ సంస్థ
**చేర్యాల శాఖ**
చిరునామా- సర్వే నం. 1339, న్యూ RTC బస్టాండ్ దగ్గర, చేర్యాల-506223, సిద్దిపేట జిల్లా

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**
**{రూల్ 8(1)}**

దిగువ సంతకందారు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చేర్యాల శాఖ** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి అరవై రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 13,96,116/- (పదమూడు లక్షల తొంభై ఆరు వేల నూట పదహారు రూపాయలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీతో సహా తిరిగి చెల్లించాల్సిందిగా **రుణగ్రహీత: 1) శ్రీ బియ్య కనకయ్య, తండ్రి ఐలయ్య,** H.No. 28-7, యాదవ నగర్, చేర్యాల గ్రామం & మండలం, సిద్దిపేట జిల్లా, పిన్‌కోడ్-506223, 2) **సహ-రుణగ్రహీత: శ్రీ బియ్య అశోక్ కుమార్,** తండ్రి కనకయ్య, H.No. 28-87, యాదవనగర్, చేర్యాల గ్రామం & మండలం, సిద్దిపేట జిల్లా, పిన్‌కోడ్- 506223. వారిని కోరుతూ **12-09-2023 తేదీగల డిమాండ్ నోటీసు** జారీ చేశారు.
రుణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాల్ని వినియోగించి దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **28 డిసెంబర్, 2023న** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/హామీదారులకు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏవేని లావాదేవీలు **రూ. 13,96,116/- (పదమూడు లక్షల తొంభై ఆరు వేల నూట పదహారు రూపాయలు మాత్రమే)** మరియు తేదీ నాటికి ఇతర ఛార్జీలతో సహా వడ్డీ కలిపి సదరు మొత్తం కొరకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చేర్యాల శాఖ** చార్జికి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో గల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్(8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

**సెక్యూర్డ్ ఆస్తుల వివరణ**

తెలంగాణ రాష్ట్రం, సిద్దిపేట రెవెన్యూ జిల్లా, చేర్యాల రెవెన్యూ మండలం, చేర్యాల గ్రామం వద్ద మొత్తం 231.6 చ.గజాల విస్తీర్ణం, డోర్ నం. 28-84/5 కలిగిన G.P. చేర్యాల ఇల్లు (గ్రౌండ్ ఫ్లోర్ RCC బిల్డింగ్ 527 చ. అడుగులతో సహా) **సరిహద్దులు: తూర్పు:** కందూరి రాయుడు ఖాళీ స్థలం, **పడమర:** రోడ్, **ఉత్తరం:** తుప్పతి రాములు ఖాళీ స్థలం మరియు ఇల్లు, **దక్షిణం:** కుర్మ సొసైటీ బిల్డింగ్.

**తేది: 28-12-2023,**
**ప్రదేశం: చేర్యాల**
**సం/- అధీకృత అధికారి,**
**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారత ప్రభుత్వ రంగ సంస్థ
**చేర్యాల శాఖ**
చిరునామా: సర్వే నం. 1339, న్యూ RTC బస్టాండ్ దగ్గర, చేర్యాల-506223, సిద్దిపేట జిల్లా

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**
**{రూల్ 8(1)}**

దిగువ సంతకందారు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చేర్యాల శాఖ** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి అరవై రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 18,26,786.30 (పద్దెనిమిది లక్షల ఇరవై ఆరు వేల ఏడు వందల ఎనభై ఆరు రూపాయల ముప్పై పైసలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీతో సహా తిరిగి చెల్లించాల్సిందిగా **రుణగ్రహీత(లు): శ్రీ గోగురు అనిల్ కుమార్, తండ్రి గోగురు పాండురంగం,** ఇం.నం. 1-8/4/2A, అక్షయనగర్, బాలాజీ టాకీస్ దగ్గర, చేర్యాల గ్రామం & మండలం, సిద్దిపేట జిల్లా, పిన్‌కోడ్-506223, **హామీదారు(లు): శ్రీమతి గోగురు బాలమణి,** భర్త గోగురు పాండు రంగం, ఇంటి నం. 6-22, ముస్త్యాల గ్రామం, చేర్యాల మండలం, సిద్దిపేట జిల్లా, పిన్‌కోడ్-506224, **హామీదారులు(లు): శ్రీ గోగురు పాండు రంగం, తండ్రి గోగురు కిష్టయ్య,** ఇంటి నం. 6-22, ముస్త్యాల గ్రామం, చేర్యాల మండలం, సిద్దిపేట జిల్లా, పిన్‌కోడ్-506224 వారిని కోరుతూ **06-10-2023 తేదీ గల డిమాండ్ నోటీసు** జారీ చేశారు.
రుణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాల్ని వినియోగించి దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **28 డిసెంబర్ 2023న** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/హామీదారులకు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏవేని లావాదేవీలు **రూ. 18,26,786.30 (పద్దెనిమిది లక్షల ఇరవై ఆరు వేల ఏడు వందల ఎనభై ఆరు రూపాయల ముప్పై పైసలు మాత్రమే)** మరియు తేదీనాటికి ఇతర చార్జీలతోసహా వడ్డీ కలిపి సదరు మొత్తం కొరకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చేర్యాల శాఖ** చార్జికి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో గల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్(8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

**సెక్యూర్డ్ ఆస్తుల వివరణ**

సిద్దిపేట జిల్లా, చేర్యాల గ్రామం & మండలంలో గల 450 చదరపు గజాల విస్తీర్ణం మొత్తం, సర్వే నంబర్లు 914, 914/A, 914/B, 914/1లో ఇంటి నం. 1-8/Y/2Aలో నివాస భూమి & ఆర్‌సిసి భవనం. సరిహద్దులు: పోలోజు ఈశ్వరమ్మ ఖాళీ స్థలం, పడమర: పాత STO ఆఫీస్‌కు వెళ్ళే రోడ్డు, ఉత్తరం: ఇతరుల ఖాళీ ప్లాట్, దక్షిణం: పోలోజు ఈశ్వరమ్మ ఖాళీ స్థలం.

**తేది: 28-12-2023**
**ప్రదేశం: చేర్యాల**
**సం/- అధీకృత అధికారి,**
**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**